# చాందు రాణి

## ౧

ఎల్లపుడు పతిని ప్రేమించుట, సేవచేయుట, తన ఇచ్ఛను వానికోరిక కనుకూలముగ మార్చుకొనుటయే స్త్రీల ముఖ్యస్వభావమని సేటు దేవీచరణుడు తెలిసికొనియుండెను. అతను ముగ్గురిని వివాహమాడియుండెను. వారివలన యీసిద్ధాంతమును కనిపెట్టియుండెను. కాని అతను ఎపుడు నాల్గవవివాహము చేసికొనెనో, చాందురాణి యెపుడు వానిగృహప్రవేశ మొనరించెనో, అపుడు స్త్రీస్వభావము అగాధసముద్రమనియు, దాని అంతుచేరుట ఎవరికిని సాధ్యముకాదనియు తెలిసికొనెను.

చాందురాణి సార్థకనామధేయయు, ప్రసన్నవదనయు, స్వచ్ఛందయు, చంచలయునై యుండెను. హాస్యమందు చంద్రప్రకాశము, సంభాషణమందు మాధుర్యము, క్రీగంటివీక్షణముల శీతలమును ఘనీభవించియుండెను. ఆమె వైపెవరు చూచెదరో వారు చూచుచునే యుండెదరు. చిరకాల పరిచయముగలదానివలె అందరితో కలిసి మెలిసియుండును. ఈ గుణములచే దేవీచరణుడు ఆమెకు వశుడైనపిమ్మట తనయింటి కామెను తీసికొనివచ్చుట సులభముగా నుండెను. అతను కోటీశ్వరుడు. తలచినది చేయగలడు.

సేటుగారి ముగ్గురిభార్యలతో చాందురాణి పరిచయముగలదానివలె మాట్లాడుటకు ప్రారంభించెను.

"అక్కా! నీవుండగా వారు రెండవవివాహము ఎందుకు చేసికొనిరి?" అని మొదటిభార్య నడిగెను.

"నాకు బిడ్డలులేరు."

"అసత్యము. పురుషులు సంతానముకొరకై వివాహమాడుటలేదు."

పెద్దభార్య యీవిషయము పలుమారు చెప్పతలంచెను. కాని చెప్పజాలకుండెను. రాణిమాటలయందు మాధుర్యమేగాక సత్యముకూడ కలదని ఆమె యనుభవమువలన తెలిసికొనెను. ఆమె బదులుపలుకలేదు. చాందువైపు దీనముగా చూచుచుండెను.

"అక్కా! నీవు సుందరివి, మంచిదానవు. సేటుగారిని రెండవ పెండ్లాడుటకు నిరోధము కలిగించలేదా?" అని రాణిఅడిగెను.

పెద్దభార్య హృదయము పొంగిపొరలెను. "ఎవరిబలముపై నాపెదను. నంటిబిడ్డగూడ లేకపోయెనే." అని ఆమె కంఠమునుండి మొదటిసారి వినబడెను.

"అక్కా! నీ అపరాధము క్షమించరానిదికాదు. పెద్దక్కయుండగా నీ వీవైపేల తొంగిచూచితివి?" అని చాందు రెండవభార్య నడిగెను.

"నేను బీదింటిదానను. నాకే మేదియు లేదు."

"మంచిది, కాని కాపురమునకు వచ్చినపిమ్మట, పెద్దక్కయ్యతో చేరి, చీటికి మాటికిచేయు యీదుర్వ్యాపారమునుండి సేటుగారిని ఎందులకు మరల్చలేదు?"

"నేను బీదింటపుట్టితిని. నాయందే కొంచెము లావణ్యము కలదో, అదిఅంతయు భగవానుని వలన కలిగియుండెను. భగవంతుని సౌందర్యమునకును, మనుష్యుడిచ్చిన సౌందర్యమునకును, మిక్కిలి తారతమ్యము కలదని యిపుడు చూచుచున్నాను. బీదింటిబిడ్డకు శృంగారము, హావభావము లెట్లు అబ్బును? నాతల్లిదండ్రులు కపటపుసభ్యత, ఏడ్పును నేర్పించియుండలేదు."

చాందురాణి నవ్వుచు చెప్పెను. "సత్యముగ చెప్పితివి. చిన్నక్కా! యీయిద్దరి అబలల కవకాశమునకు ముసలమువలె నేల దాపరించితివి? నీకన్ననో భగవంతుడన్నియు నిచ్చియుండెను తల్లిదండ్రు లన్నియునిచ్చిరి. ఇటుల చదువను, వ్రాయను నేర్చిన నవనారీమణివి, యీవలయందేల చిక్కితివి"

చిన్న పెండ్లాము పరిభవింపబడిన దానివలె కృత్రిమమగు చిరునవ్వుతో చెప్పెను:—"ప్రేమచే వారు నన్ను ప్రేమభిక్షకోరిరి. కోటీశ్వరుడు బిచ్చగానివలె నావద్ద హస్తము చాచెను. నాకు జాలి కలిగినది.

నిజముగ దశ కలిగినది. నేను నవలలను అధికముగా చదివి యుంటిని, ప్రేమబాధ యెట్టిదో, నవలల వలన నేను తెలిసికొని యుంటిని. స్త్రీప్రేమకు పురుషుడు పాత్రుడు కాడో, అతడే ప్రకారము పనికి మాలిన వాడైపోవునో, వందలకొలది యుదాహరణములు నాకు జ్ఞప్తికలవు. మఱి, ఇంతటిగొప్పవాడు స్వల్పవిషయమునకై ఏల చెడిపోవలయునని, నేను యోచించితిని. తల్లిదండ్రులును తెలియజెప్పియుండిరి."

"రావణుని కథ చదివితివా? అతను గూడ సీతను ప్రేమభిక్షకోరియుండెను." అని చాందురాణి అడిగెను.

చిన్నభార్య:—ఔను, అతను కోరతగియుండెను. ఒక్కొకడు స్త్రీలను ప్రేమభిక్షకోరతగియున్నాడు. ఇప్పటివరకు నవలలు చదువుచు, యీ సారాంశమును నేను గ్రహింపగలిగితిని. నవలల యుద్దేశమిదియే.

"అయ్యో! నవలాపాఠకులారా! ఎవరైన యిటువచ్చి, నీతో, సుందరీ! సేటుగారిని వదలి నాతో లేచివచ్చెదవా! అని యడిగినపుడు, నీవు లేచి పోయెదవా?" అని పెద్దభార్య అడిగెను.

"మఱి అతని ప్రేమ యందంతశక్తియుండినచో, —నేనన నెంత, పతివ్రతయగు సావిత్రి గూడ ఆకర్షింపబడును."

రెండవభార్య:—అట్లయిన సీతతప్పుచేసి యుండెను కదా?

చిన్నభార్య:—రామాయణమందలి ఆకథాఘట్టమును చదువునపు డంతయూ, అవశ్యము, సీత రావణుని కనికరించి యుండవలసినదని, యోచించుచుండును.

చాందురాణి—(నవ్వుచు) ఆహా! ఎక్కడి విషయము యెక్కడికి వచ్చెను.

"చిన్నక్కా! అతను వాస్తవముగ ప్రేమించిన వాడు కాడు. దుష్టుడు. స్త్రీతనసత్యప్రియుని (ప్రాణనాథుని) గుర్తింపవలసి యుండును."

చిన్నభార్య:—(కొంచెము విరక్తితో) ఛీ! బాగుగా చెప్పితివి, చెల్లెలా! విచారించనిది, తెలిసికొననిది, పురుషుని మాటలయందు చిక్కినదానికి, గొప్పఅవమానమును భరించవలసి యుండును. సీతయుగమందు నవలలు లేవని తోచుచున్నవి. అందువలన ఆమె రావణుని బారినుండి రక్షింపబడినది. కుత్సితులగు పురుషులు తమనవలాతరంగములమూలమున స్త్రీ హృదయమందలి దృఢశిలాశయములను ఛేదించి, యిసుకగా చేసివైచిరి. ఇపుడు సామాన్యమగు తరంగము సైతము దానిని గ్రహించి ఎచటనో ఒకచోట విసిరి వేయగలదు.

చాందు:—చిన్నక్కా! ఇపుడేమిచేసెదవు?

చిన్న:—ఇపుడు నాలో నశించి యున్నది. నీవు నాగర్వమును పెనురాతిని చూర్ణము చేసితివి.

చాందు:—సేటుగారు నీ యందేలోపమును చూచి నాల్గవవివాహ మాడెను?

చిన్న:—నాకు తెలియదు.

కొంతసే పందరు ఊరకుండిరి. మరల చిన్నభార్య:

"చెల్లెలా! ఇంత తెలిసియు నీ విచటి కేల వచ్చితివి? మఱియు అయిదవదానిని తెచ్చిన నీ వేమిచేసెదవు?"

చాందురాణి బిగ్గరగా నవ్వెను. "ఆహా- మీరందరు నన్నీ ప్రశ్న వేయుదురని నాకు తెలియును. వ్యర్థముగా ఈకార్యము చేయుటకు వారు ఎట్లు సాహసింపకుందురో, అటుల సేటుగారి చక్కపెట్టుటకు వచ్చియున్నాను. ఇందరి స్త్రీలను కష్టపెట్టినందులకు వారిని నేను తగినటుల దండించుటకు నిశ్చయించితిని. చెప్పుడు మాత్రము. మీరందరు నాకు సాయముచేసెదరా?"

వారందరు ఆశ్చర్యచకితులై ఆమెవంక చూడసాగిరి. "తప్పు, తప్పు, ఇట్టిదేమంటవి? భర్తవిషయమై ఇట్టి పదప్రయోగమా?" అని పెద్దభార్య అరచెను.

"ఏమియు నక్కరలేదు నే నంతయు ఒంటరిగా చేసెదను" అని చాందురాణి చిరునవ్వుతో ననెను.

## ౨

దేవీచరణుడు తనగదిలో వార్తాపత్రిక చదువుచుండెను. క్రిందలిఖించిన "వివాహవిజ్ఞాపన" పై ఆకస్మికముగా నతనిదృష్టి ప్రసరించెను.

"సజ్జనులారా!

నాభర్త నాల్గు వివాహము లాడెను. కాని యెవతె యందును సంతానము కలుగలేదు. నేను వారినాల్గవ భార్యను. నాభర్తయందే లోప ముండినకారణమున నా కందుకు సంతానము కలుగ లేదని నాకనుమానము గ కున్నది, ఇందుకొఱకే, నేను రెండవవివాహము చే

కొనుటకు శోధించుచున్నాను. సంతానమునకై ఎన్ని పాట్లయినను పడవచ్చును. పర తంత్రమో. నూతనస్త్రీ యెదు స్వగృహముం దుండవలయును, మఱియు నన్ను నా యిప్పటి భర్తనుండి విడదీయరాదు. సాహసులగు సజ్జనులు దీనిని గమనించెదరు గాక!—చాందురాణి.”

విజ్ఞాపనపదము గాని సేటుగారు భయముచే వణకు చుండిరి. వాని చేతినుండి వార్తాపత్రిక జారి పడెను. అతడు తన అంతఃపురము వంకకు నడువ సాగెను. అతని నూతనముఖభావములను చూచి కాపాలు, దాసీలు ఏమియును నడుగజాలకుండిరి. దేవీచరణుడును వారి నేమియు పలుకరించలేదు. అతనువెన్నగా చాందురాణి గదికి వెళ్లెను. ఆమె అక్కడ లేకుండెను. అప్పుడతను తనఇతరభార్యలగదులకు వెళ్లెను. కాని యెవరిజాడయును తెలియరాదాయెను దుఃఖితుడై, క్రోధముతో తిరిగి తిరిగి వారి అంతఃపురవాటిక చేరెను. నలుగురు భార్యలు బెంచీమీద కూర్చుండి వర్షాకాలమందలి ప్రభాతాతపసుఖము నానందించుచుండిరి. వెనక ప్రక్కగా వచ్చుటచే సేటుగారిని చూడక నలుగురు భార్యలును ఏదోమాటపై చిరునగవు నవ్వుచుండిరి. నలుగురు ఎడమవైపు వరుసగా కూర్చుండిరి

“చెల్లెలారా! మీకు ఈనవ్వు మంచిదికాదు.”అను సేటుగారిపెద్దభార్యవాక్య మాకస్మికముగా వినబడెను.

“పరిహాసమేల! పెద్దక్కా! నేను నిజమే చెప్పుచున్నాను. నలుగురుకాదు. పదునైదుగురు రానిమ్ము. సేటుగారు పుట్టించవలసిన ఒక చిట్టెలుక గూడ పుట్టదు దీనికి బలముకావలయును. తపస్సుకావలయును.” అని చాందురాణి చెప్పెను.

మధ్య:—ప్రపంచమున అందరు బలవంతులు కారు, తపస్వులును కారు.

చాందు:—అందరును నాల్గు వివాహము లాడి యుండలేదు.

చిన్న:—వారుసంతానమునకుగా వివాహమాడలేదు.

“అట్లయిన నిష్కపటముగ నేల చెప్పకూడదు, పుణ్యాత్ముడు, సచ్చరిత్రుడుగా నుండుటను యాకపట నాట్య మెందులకు” అని చాందురాణి లేచి పలికెను.

పెద్ద:—పురుషు డన్నియును చేయగలడు. కాని స్త్రీ అన్నియును చేయుటకు స్వాధీనురాలు కాదు చేసినను శోభించదు.

చాందు:—ఏమైన కానిమ్ము. నేను రెండవ వివాహ మాడెదను. మాఱుమనువు వలన నాకు సంతానము తప్పక కలుగునని విశ్వాసమున్నది.

సేటుగారు నిలువజాలకపోయెను. ముందునకు వచ్చిచెప్పెను: “ఇటుల మాట్లాడుట కిచట కేలవచ్చితివి. కోరినదంతయు వెలుపలనుండియే చేయవచ్చును గదా?”

“నీవు నన్నిచట కేల తెచ్చితివి? అక్కా! సంతానము కొఱకు మీరు నాల్గువివాహము లాడ వచ్చును, కాని నే నొకటియు చేసికొనకూడదా?” అని చాందురాణి తల నిలుచుకు ఒయ్యారముగ విసరెను. మిగతభార్యలకు నవ్వ వచ్చెను సేటుగారే నవ్వుచు నుండెను. చేసికొనుము. ఎవనిని వివాహమాడెదవు?”

చాందురాణి సైబులోనుండి కాగితములను తీసి చెప్పెను. “నా విజ్ఞాపనకు ప్రత్యుత్తరముగ నూరుత్తరములువచ్చినవి. వాని నుండి నేను ఐదుగురి నేర్పరచితిని. వీరిలో ఒకరిని వరించవలయును. మీ యందరి అభిప్రాయము గైకొని వరించుట మంచిదని నిర్ణయించితిని. మీ రాలోచించి చెప్పుడు, చూతము.”

సేటుగారు చాందురాణిచేతినుండి కాగితములను లాగివైచి, వానిని చూచెను. వానిశరీరము కుపితునివలె వణికెను. —క్రుద్ధుడై రెండుచేతులతో కాగితములను ముక్కలు ముక్కలు చేసి వైచెను. కురూపి! పిశాచి! నాయింటనుండి వెళ్లుము.”అని పెద్దగా నరచెను.

చాందురాణి దృఢముగ జవాబిచ్చెను: “దయ్యమా! మాపాలిటిమృత్యుదేవతా! నాయింటి నుండి వెళ్ళుము.”

స్త్రీముఖమునుండి ఇట్టిమాటలు వినుటకు సేటు అలవడి యుండలేదు. క్రోధావేశమువలన అతను చాందురాణిని చెంపపెట్టు పెట్టెను.

చాందురాణియు మారు చపేటిక నిచ్చెను. ఇంకను ఇద్దరకు పోరాట మగుచుండెను. మధ్యభార్యయు, చిన్నభార్యయు భయముచే నచటనుండి తొలగిరి. “పరుగెత్తుడు; పరుగెత్తుడు; సేటుగారి ప్రాణములను తీయుటకు ప్రయత్నించుచున్నది. ఈ పర్యాయము మృత్యువుతో వివాహమాడెను.” అని పెద్దభార్య అఱచుటకు ప్రారంభించెను.

## 3

చాందురాణిని బుజ్జగించుటకు, ఆమెకు తెలియచెప్పుటకు సేటు ఆమెతల్లిదండ్రులను పిలిపించెను కాని వారిమాటలు వినియుండవక నె-"తల్లిదండ్రులకాజ్ఞ పాలించుట యందును హద్దుకలదు. మీఆజ్ఞ హద్దుమీరినదని నేను తలచుచున్నాను. సేటు దేవీచరణునికి నన్నిచ్చి వివాహము చేసిన పిమ్మట మీరు వారికి ఋణగ్రస్తులు కారు. మీరు నాకు చదువను, వ్రాయను నేర్పించితిరి. ఆలోచించుటకు, తెలిసికొనుటకు బుద్ధినిచ్చితిరి. ఇందులకు మీకు నేను కృతజ్ఞురాలను. ఇపుడు నాదారి నన్ను చూచుకొననిండు. లోకాపవాదవిషయమటుంచుడు. నేను దానిని లక్ష్యపెట్టుటలేదు. నాల్గు వివాహము లాడిన సేటుగారి నేమియు చేయజాలని లోకాచారము నన్నేమి చేయుగలదు? నేను ద్వితీయ వివాహ మాడనిది ఉండజాలను ఎవరైనను సాహసముగా నిర్ధపడవలయును ఇదియే కోరిక."

చాందురాణి తల్లిదండ్రులు చేయునదిలేక తిరిగి వెళ్లిరి. మెల్లమెల్లగా ఈవివాహవార్త చాలదూరము ప్రాకెను. చాందుపక్షమును సమర్థించువారును చాల మంది లభించిరి. ఇట్టి పరిస్థితులలో స్త్రీ పునర్వివాహ మాడవచ్చునని కొందరు శాస్త్రప్రమాణములగూడ నుల్లేఖించిరి. చివరకు దేవీచరణుడు రాణిని ఒకగదియందు బంధించెను. కష్టపెట్ట సాగెను. కాని ఆమెలావణ్యము దిట్ట్రిపేమను కలుగజేయుశక్తియుండుటచేత నేసేటు చాలకాల మిటుల చేయజాలకపోయెను. ఒకదినము మెల్లగా చాందురాణి గదికి ఒంటరిగావెళ్లి "చాందు!...నామీద దయయుంచుము" అనియెను.

చాందు:—మీకేల నామీద కొంచము దయయుంచ కూడదు. అహో! పురుషజాతి! పుచ్చుకొనుటకు తెలియును, కాని యిచ్చుట కేమియు తెలియదు.

దేవి:—నీ మూర్ఖపుపట్టుదలమూలమున నా గౌరవ మెటుల మంటకలియుచున్నదో, మర్యాదగ సన్నగిల్లుచున్నదో తెలియునా?

"అబ్బా! మీకును మంచిచెడ్డల ధ్యానము కలదా?"

"చాందు! నీ వేమి కోరెదవు?"

"ఇంకొక పెండ్లి చేసికొని మీకు సంతానసుఖము నిచ్చెదను."

"ఇట్టి సంతానసుఖమును నేను కోరుటలేదు. దీనికి నేను ప్రబలశత్రువును."

సేటుగారి ముగ్గురు భార్యలు అచటికి వచ్చిరి.

పెద్ద:—పెండ్లి చేసికొనుము.

మిగతఇద్దరు:—పెండ్లి చేసికొనుము.

చాందు:—లేదు, మీరిపుడు పెండ్లి యాడవలదు, మమ్ములను చేసికొననిండు.

ఈవ్యంగ్యోపదేశమునువిని దేవీచరణుడు కాగడివాలవలె పొంగెను. అంతట తన తలను దబదబ బాదుకొనసాగెను.

పెద్దభార్య అతని చేతిని పట్టుకొనెను. నడిమిభార్య తనివస్త్రముతో అతనిముఖమును తుడచెను.

చిన్న:—సేటుగారు! నేనే మీరుగానుండిన, ఇంతటి వ్యాకులమునకు మారు ఈమెను ద్వితీయవివాహమునకు పురికొల్పియుండెడి దానను.

దేవీచరణుడు లేచి కచ్చేరిచావడివైపు వెళ్లెను. మొదటిభార్య లిద్దరు అతని ననుసరించిరి.

చిన్న:—చాందు! అయిన దేమో అయినది. హఠము వదలుము. నీ మాటలను వారు ఎంతవరకు సహించుచున్నారో, చూడుము. ఇటుల నన్నెవరైన పరాభవించిన నా ప్రాణములు విడచియుండును.

చాందు:—నేనేమి అనుచితము లాడుచున్నాను? దేనికొరకు వారు నాల్గువివాహములాడిరో, దానికే నేనును పెండ్లిచేసి కొనెదను. ఆ విషయమున వారెంత స్వతంత్రులో, నే నంతటి స్వతంత్రురాలను.

చిన్నభార్య బాధకసాధకములను తెలియచెప్పెను. వ్యాజ్యపుగోడవలు త్రవ్వెను పురుషునికిని స్త్రీకిని గలభేదమును చూపెను. పతి యిష్టప్రకారము ప్రవర్తించని భార్యను యింటినుండి తరిమివేయగలడు. రక్షకశాఖవారిసాయమున ఇట్టిపిండ్లిని ఆపగలడు. అతనికి సర్వాధికారముకలదు. కాని స్త్రీ కట్టిఅధికారములు లేవనియు చూపెను.

"లేదు. కాని,అక్కా! ఏ పురుషుడు తనస్వేచ్ఛకొలది వర్తించునో, వాడు పత్నీప్రేమకు పూర్ణపాత్రుడు కాడు. నాసంబంధము నిశ్చయమైనది. మఱియొక స్వజనుని ప్రేమసూత్రము నాహృదయమును బంధించివైచెను. ఈ పుష్పము మఱియొకవిగ్రహమున కర్పింపబడినది. అప్పటినుండి పతనమైనది. లేదు పతితమైనదిగా చేయబడినది. ధనబలముచే లాగివేయబడినది. అయినను ఇపుడు చక్కగా నెందులకు అలంకరింపరాదు. ఇంతకాల మెందులకు పడియుండవలయును.- మఱియు నాప్రియుడు వచ్చియున్నాడు నాతో కష్టసుఖములను భరించుటకు అతను సిద్ధముగా నున్నాడు. ఈహృదయము అతనికి సమర్పింపబడును. ఇక, శరీరమా? దీనిని సేటుగారు కొనియుండెను. ఈకారణముచే నీశరీరము, దీనినుండి ఏవి యుత్పన్నమగునో అవియు సేటుగారివని పిలువబడును." అని చాందురాణి స్వాభావికమైన నవ్వుతో చెప్పెను.

చిన్నభార్య చాల నవలలు చదివి యుండెను. కాని ఈసమస్యవిషయమై ఆమె ఎప్పుడును ఆలోచింపయుండలేదు.

౪

రెండుసంవత్సరములకు పిమ్మట చాందురాణి పురిటిపాపను తీసుకొని వచ్చి నిశ్శబ్దముగా సేటు కేవీనర ణుని ముందునిలిచెను. తల్లిచేతులనుండి వేరుపడుట వలన బిడ్డ కావు కావు అని బోరుపెట్టసాగెను. సేటుగారి మిగతభార్యలు రోదనమును విని, అచటికి వచ్చిరి చాందురాణి ప్రసవించినదని ఇచట కొన్నిదినములు నుంచి పుకారుగానుండెను. కాని, జాడ దెలియదాయెను. ఇపుడు ఆకస్మికముగా ఈ దృశ్యమును చూచిన వారు చాందురాణి సాహసమునకు మితిలేని ఆశ్చర్యమును పొందిరి. చాందురాణిని చెప్పినదంతయు చేసి చూపుటకు శక్తిచాలనిదానిగ తలచుచుండిరి. కాని, యీసమ్మేళనముతో వారిభ్రమ తొలగిపోయెను.

చిన్న:—పిచ్చిదానా! మాకుగూడ నీ విషయమును దాచితివేల? వారు కోపమున బిడ్డనెత్తివేసి నట్లయినచో

చాందు:—ఇప్పుడు కూడ తగినది,వారు బిడ్డను పాలింపవలసినదే. వారు రక్షించెడి పక్షమున, సంతానమునకు వివాహమాడ లేదని రుజూవగును.

సేటు పటపట పండ్లు కొఱుకుచు కోపముతో "చాందు! ఇది నీకు కళంకము." అనియెను.

చాందు — కళంక మెవరియందును లేదు. మీకు నేను కళంకమగాలను, మీరు నాకు కళంకులు. ఈసృష్టియందు సర్వథా కళంకమే శోభగా నున్నది. ఎవడు కళంకరహితముగ జీవితమును గడుపుచున్నంచునో, వాడు రెండుగుడ్డిగవ్వలకు గూడ కొరగాడు.

కేవీ:—దీనిని తీసికొని వెళ్ళుము. నేను మూడ జాలను. కోపముతో పరవశుడను కావచ్చును. అట్టిసంఘటనమును రానివ్వకుము. నీనియెడల అనర్థము తన కర్తనం తను చూడగలను.

చాందు:—నేను ముందువెనుక లాలోచించితిని. ఎంతకైనను సంసిద్ధురాలనై.

కేవీచందుడు చాలసేపటునిటుచూచెను. పండ్లుకొఱుకుచు, వణకుచున్న హస్తములతో ఏడ్చుచున్న బిడ్డ నెత్తుకొని "ముస్కపచ్చలారని బిడ్డా నిన్ను నాక్రోధమునకుబలిగా నెందులకు చేయవలయును పెద్దవాడనైన పిమ్మట నీ వంశయు వినుట, తెలిసికొనుట, తటస్థింపవచ్చును. నీవు బ్రతికి అవమానాగ్నియందు భస్మమగుటయే నీ వ్రాతఫలము...చాందు నేను మూడు వివాహములాడువరకు ప్రపంచము స్వస్థానము నందుండెను. ఏదినము నేను నాల్గవ వివాహమాడితినో, ఆదినమే భూగోళము ఆదిశేషుని పడగలనుండి తొలగి మరెచ్చటనో పడుచున్నదని తెలిసికొంటిని. కాలము మారినదనియు స్త్రీలు దానితోపాటుమారిరనియు తెలిసికొనగలిగితిని.మధ్యాహ్న మంటకలసినది. మఱియింకేమిపోవును! అంతయు భరించెదను. ఇక పెండ్లి ఆడనే ఆడను."

చాందు — పెండ్లి చేసికోనని ప్రతిజ్ఞ చేసెదరా!

కేవీ:—ముమ్మాటికిని.

"మంచిది. ధ్యానముతో కొంచెము చూచెదు. బిడ్డ కాదు-బొమ్మ! పరుండబెట్టిన యేడ్చును. కూర్చుండబెట్టిన నవ్వును (అనువాదము.)